## రఘురాంరెడ్డికి శ్రీనివాసచారి కంగ్రాట్స్

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించిన రామసహాయం రఘురాంరెడ్డికి హనుమకొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎస్జీవీ శ్రీనివాసచారి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం శ్రీనివాసచారి ఖమ్మంలో రఘురామిరెడ్డిని, ఆయన తండ్రి ఆర్ సురేందర్ రెడ్డిని కలిశారు.

—అక్షర దర్బార్, హనుమకొండ

www.aksharadarbar.com
బుధవారం 05, జూన్ 2024

# అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :104 | పేజీలు : 04 | వెల : 05

అక్రమాలకు చిరునామాగా మారిన పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనేక ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా ఇక్కడ రెండేళ్ల నుంచి ప్రత్యేకంగా ఓ ముఠా పనిచేసినట్లు తెలిసింది. నిబంధనల సాకుతో ఈ ముఠా వివిధ రిజిస్ట్రేషన్లలో నకిలీ పత్రాలను వాడినట్లు సమాచారం. ప్రధానంగా ఇంటి నెంబర్లపై జరిగిన అనేక ఇండ్ల రిజిస్ట్రేషన్లలో సదరు ముఠా ఫేక్ నిర్మాణ అనుమతి (పర్మిషన్) పత్రాలను సమకూర్చినట్లు సమాచారం. వీటి సృష్టికర్త ఇక్కడ సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఓ డాక్యుమెంట్ రైటర్ అని తెలుస్తుంది. అతనితో కలిసి ఈ కార్యాలయంలో ఇన్నాళ్లు అన్నీ తానై వ్యవహరించిన అజేయుడు ఇండ్ల రిజిస్ట్రేషన్లకు ఫేక్ నిర్మాణ అనుమతి పత్రాలను వాడినట్లు సమాచారం. పరకాల మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగిన సమయంలో అప్పట్లో పని చేసిన కార్యనిర్వహణ అధికారు(ఈవో)లు జారీచేసినవిగా ఈ నకిలీ నిర్మాణ అనుమతి పత్రాలను సృష్టించినట్లు తెలిసింది. ఈ ఫేక్ నిర్మాణ పత్రాలను తాము సమకూర్చినందుకు ముఠా ఒక్కో ఇంటి రిజిస్ట్రేషన్ లో విలువను బట్టి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. బాస్ కనుసన్నల్లో ఈ ముఠా నకిలీ పత్రాల దందా ఇక్కడ దర్జాగా నిర్వహించినట్లు తెలుస్తుంది. ఫేక్ పత్రాలతో జరుగుతున్న రిజిస్ట్రేషన్లతో బాస్ తో కలిసి ముఠా ఆర్థికంగా పెద్ద మొత్తంలో లబ్ది పొందగా ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోయింది. నకిలీ నిర్మాణ అనుమతి పత్రాలతో ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అడ్డూ అదుపు లేకుండా ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరుగుతుంటే స్థానిక మున్సిపాలిటీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. - అక్షర దర్బార్, నిఘా విభాగం

# అక్రమార్జనకు నకిలీలలు

### అందిన కాడికి గుంజడమే లక్ష్యంగా స్కెచ్

- నిబంధనల పేరుతో వసూళ్ల కోసం సాకులు
- రిజిస్ట్రేషన్లలో నకిలీ నిర్మాణ అనుమతి పత్రాల వాడకం
- చీఫ్ కనుసన్నల్లో స్పెషల్ గా పనిచేస్తున్న ఓ ముఠా
- ఫేక్ పత్రాల సృష్టికర్త ఓ సీనియర్ డాక్యుమెంట్ రైటర్
- గతంలో పనిచేసిన ఈవోలు జారీ చేసినవిగా నకిలీ పత్రాల సృష్టి
- పరకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో బయటకొచ్చిన దందా

02

# తూర్పులో కమలం జోష్

- మంత్రి సెగ్మెంట్ లో కాంగ్రెస్ కు తగ్గిన ఓట్లు
- సొంత నియోజకవర్గంలో ఆరూరి వెనుకంజ

02

లోకసభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు సెగ్మెంట్లో కమలం పార్టీ జోష్ నింపింది. బిజెపి పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానంలో ఓడినప్పటికీ తూర్పు సెగ్నెంట్ లో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి కన్నా ఎక్కువ ఓట్లు రావడం చర్చనీయాంశమైంది. గత నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కన్నా అధికంగా కాషాయం పార్టీకి పోలవడం కాంగ్రెస్ ను విస్మయానికి గురి చేసింది. ఇదే సందర్భంలో బిజెపి కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపింది. బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ సొంత సెగ్మెంట్ అయిన వర్ధన్నపేటలో ఆయనకు చుక్కెదురైంది. వరుసగా రెండుసార్లు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన రమేష్ కు సొంత నియోజకవర్గం లో బిజెపి నుంచి పోటీ చేసిన వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ కన్నా తక్కువ ఓట్లు లభించాయి. ఈ ఫలితాలతో ఆయన ఖంగుతిన్నారు. — అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

## సీఎంను కలిసిన కడియం

వరంగల్ లోకసభ స్థానం నుంచి విజయం సాధించిన కడియం కావ్య తన తండ్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

03